నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | జూన్ 22, 2024 | www.navatelangana.com

24 నుంచి జూనియర్ డాక్టర్ల సమ్మె

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల 24 నుండి సమ్మెకు వెళ్తున్నట్టు జూనియర్ డాక్టర్ల (జుడా) అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సురేష్ నీరుడి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు. రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యవిద్యా డైరెక్టర్ డాక్టర్ వాణికి సమ్మె నోటీసు అందజేసినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌కు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. గత సమ్మె నోటీసుకు స్పందనగా కొన్ని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ ఏ ఒక్కటి పూర్తి నెరవేర్చలేదని తెలిపారు. అన్ని డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.


సమ్మె నోటీసు అందజేస్తున్న జూడాలు

జడ్పీటీసీలకు సెండాఫ్

చివరి మీటింగ్‌లో జడ్పీటీసీలకు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జెడ్పిటిసిల పదవీకాలం జూలై 4 కు ముగియనుండంటంతో జిల్లా పరిషత్‌లో చివరి సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అంకిత్ సమక్షంలో సమావేశం నిర్వహించారు, చివరి సర్వసభ్య సమావేశానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మొదటిసారిగా సమావేశానికి హాజరైనందున మర్యాదపూర్వకంగా జెడ్పిటిసి సభ్యులు ఆయనను శాలువా కప్పి గౌరవప్రదంగా సన్మానించుకున్నారు. మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సమావేశానికి ఎప్పటిలాగే... ఈ సమావేశానికి గైర్హాజరైయ్యారు. సమావేశానికి హాజరైన జడ్పిటిసి లకు శాలువాలతో సన్మానించారు.


చివరి సమావేశానికి హాజరైన జడ్పీటీసీలు


సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కుమారుడు భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి

కాంగ్రెస్‌లోకి 'లక్ష్మీపుత్రుడు'

- హస్తం గూటికి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఫ్యామిలీ
- రైతుల సంక్షేమం కోసమే మారుతున్నట్టు వెల్లడి
- పోచారం ఇంటికి వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం రైతు పక్షపాతి అంటూ పోచారం కితాబు



నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)/వర్ని

గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ లోని పోచారం నివాసంలోకి వెళ్లి ఆహ్వానించారు. అంతకుముందు సీఎంకు పోచారం కుటుంబీకులు ఆహ్వానం పలికారు. అనంతరం పోచారం మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న పరిణామాలను గమనించిన పిమ్మట ముఖ్యమంత్రిని మా ఇంటికి మనస్పూర్తిగా ఆహ్వానించాను. సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతి. నేను స్వయంగా రైతును. రైతుల కష్టసుఖాలు నాకు తెలుసు. అందుకే సిఎం రైతాంగానికి చేస్తున్న మంచి కార్యక్రమాలకు అండగా ఉండాలని ఆలోచిం చి ఆయన నాయకత్వంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరాను. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఆరు నెలలుగా చేస్తున్న పనులను గమనిస్తున్నాను. చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. కొత్త ప్రభుత్వంలో సమస్యలు సహజం. అయినప్పటికీ చిన్న వయసులోనే సిఎం రేవంత్ రెడ్డి ధైర్యంతో వాటిని అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళుతున్నారు. నేను కూడా మంచి ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీలోకి రావాలనే నిర్ణయం తీసుకున్నా. నా జీవితంలో రాజకీయంగా ఆశించడా నికి ఏమి లేదు. నేను ఆశించేది రైతుల సంక్షేమమే. రాజకీయ జీవితంలో ఎక్కువగా రైతులతో సంబంధం ఉన్న వ్యవసాయశాఖ మంత్రి, సహకార వ్యవసాయ బ్యాంకు చైర్మన్‌గా' చేసినట్టు తెలిపారు.

తన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైందని, తరువాత టీడీపీ, బీఆర్ఎస్‌లలో పనిచేసినట్టు తెలిపారు. ఇప్పుడు చివరకు మళ్ళీ కాంగ్రెస్ లోకి వచ్చానన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి ఇంకా ఇరవై ఏళ్ళు రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉన్నదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు మెచ్చి నాకు వ్యక్తిగతంగా నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని, వారి నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రగతికి చేదోడు వాదోడుగా ఉంటూ రైతుల సంక్షేమం కోసం అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు. బాన్సువాడ నియోజవర్గంలో ఉన్న కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో సమిష్టిగా కలిసి వారి సహకారంతో బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

పోచారం వెంటే మేమూ : బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు

వర్ని : ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఏ దారిలో పోతారో ఆయన అడుగు జాడల్లో తాము ఉంటామని పలువురు నాయకులు, ఆయన అభిమానులు తెలిపారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతుల పక్ష పాతి కనుక ఆయన నియోజకవర్గం రైతులకు, ప్రజలకు సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ లో చేరటానికి తామందరమూ ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంటనే మేము ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అశోక్ యాదవ్, మండల అధ్యక్షులు మూడ్ అంబర్ సింగ్, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, దాసరి గంగారాం, రాంరెడ్డి, సాయగొండ మాధపురం రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

డామిట్.. కథ అడ్డం తిరిగింది

- కాంగ్రెస్‌లో పోచారం చేరికతో వలస వెళ్లిన నేతలు భంగపాటు
- బాన్సువాడలో వేడెక్కిన రాజకీయం


టపాకాయలు కాలుస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.. దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్/కోటగిరి

బాన్సువాడ నియోజకవర్గ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. డామిట్ కథ అడ్డం తిరిగింది అంటూ వలస పోయిన నాయకులు ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ఎన్నో ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ప్రధాన అనుచరులుగా ఉన్న కొందరు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన ప్రజాప్రతినిధులు నాయకులు పోచారంపై ఆరోపణల వర్షం కురిపించారు. పోచారం కాంగ్రెస్ లోకి రావడంతో అనుకున్నదొకటి అయింది మరొక్కటి అంటూ చర్చలు వినినిస్తున్నాయి. ఎంపీ ఎన్నికల కంటే ముందు వరకు ఆయన వెంట ఉన్న ప్రజాప్రతినిధులు.. ఆయనను కాదంటూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూడు మాసాల్లోనే బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న సహకార సంఘాల చైర్మన్‌లు అవిశ్వాస తీర్మానాలు పెట్టారు. సమావేశాల్లో కాంగ్రెస్, పోచారం అనుచరుల మధ్య వాగ్వివాదం పెరగడం, ఇతర ప్రజాప్రతినిధులపై ఒత్తిడి పెరగడంతో బాన్సువాడ నియోజకవర్గం, అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసమే తాను కాంగ్రెస్ పార్టీలోకి చేరానని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. దీన్ని నియోజకవర్గంలో వివిధ మండలాల్లో కాంగ్రెస్ పార్టీలోకి వలస పోయిన నేతలు నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు వివిధ మండలాల్లో కాంగ్రెస్ ప్రధాన నాయకులు కార్యకర్తలు సమావేశాలు, చర్చలు, నిర్వహించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి తనయులపై పలు రకాలు విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు కొందరు నాయకులు ప్రయత్నాలు బెడిసి కొట్టాయి.


వర్ని : పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెంటే మేముంటాం..

బాన్సువాడ నియోజకవర్గం పోచారం శ్రీనివాస్ రెడ్డికి కంచుకోటగా నిలిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్, టిడిపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గతంలో ఎన్నికల సమయంలోనే ఎన్నికల ప్రచారంలో మాత్రమే పాల్గొని నాయకులు కార్యకర్తలు అనంతరం కలసి ఉండేవారు స్వార్థ రాజకీయాలకు దూరంగా ఉండే నాయకులు కార్యకర్తలు నేడు కొందరి వ్యక్తిగత స్వాలంబన కోసం నాయకులు కార్యకర్తల మధ్య దేశపూరితమైన వాతావరణం నెలకొంది. ఇప్పటికీ నాయకులు కార్యకర్తలు వివిధ వాట్సప్ గ్రూపుల్లో ఒకరిని మించి ఒకరు ఆరోపణలు చేస్తూ చాటింగ్ చేసుకుంటున్నారు. నేతలు గెలుపొందిన ప్రజాప్రతినిధులకు అన్ని పార్టీలతో సంబంధాలు ఉంటాయి. కానీ సామాన్య కార్యకర్తల మధ్య ఎందుకింత భేదం మనకు నమ్ముకున్న నేతలే మారుతుంటే మనం ఎందుకు మారకూడదు. అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిని మరిచి వ్యక్తిగత లబ్ధి కోసమే పని చేయ్యడం కాదని, ప్రజలు, కార్యకర్తలు ప్రశ్నించే గొంతుక కావాలంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



ఊపందుకున్న సాగు

సోయా, పెసర, మినుము, పత్తి సాగు చేపట్టిన రైతులు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలో వానాకాలం పంట సాగు ఊపందుకుంది. వర్షాల కోసం దాదాపు 20 రోజులుగా ఆకాశం వైపు ఎదురు చూస్తుండగా గత రెండు రోజులు అడపాదడపా తొలకరి జల్లులు కురియడంతో రైతులు సాగు పనులను ముమ్మరం చేశారు. ట్రాక్టర్ల మిషిన్లతో అలాగే ఎడ్ల అరికలతో పెసర, మినుము, సోయా పంట సాగు చేపట్టారు. ఇక పత్తి పంట సాగును వ్యవసాయ కూలీలతో చేపడుతున్నారు. మద్నూర్ ఉమ్మడి మండలంలో 46 వేల పైచిలుకు ఎకరాల సాగు కోసం రైతన్నలు సిద్ధమైనట్టు తెలుస్తోంది. సోయా పంటను అధికంగా సాగుచేస్తున్నారు. పత్తి పంట సాగుకు సైతం ఆసక్తి చూపుతున్నారు. పంట దున్నేందుకు ట్రాక్టర్ మిషన్ యజమానులు ఎకరానికి రూ.800 చొప్పున తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. కూలీలకు పురుషులకు రూ.600, మహిళలకు రూ.300 కూలీలు చెల్లించాలని డిమాండ్ కొనసాగుతుంది.


సాగు పనుల్లో నిమగ్నమైన రైతులు

విద్యను కార్పొరేట్‌కు అప్పజెప్పే కుట్ర

- అందులో భాగంగానే పేపర్ లీకేజీలు
- పేదలను ఉన్నత చదువులకు దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం
- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం
- ఎన్‌టీఏని తొలగించాలని డిమాండ్


కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

విద్యను కార్పొరేట్‌కు అప్పజెప్పే కుట్రలో భాగంగానే పాలకులు పేపర్ లీకేజీలకు పాల్పడుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. నీట్ పేపర్‌ను ఒక్కో విద్యార్థికి 30 లక్షల రూపాయలకు విక్రయించుకుంటూ పేదలను, మధ్య తరగతి విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తున్నారని అన్నారు. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీలో భాద్యులపై కఠిన చర్యలు తీసుకొని ఎన్‌టీఏను తొలగించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, బీవీఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ ఎదుట కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఎన్‌టిఏ అధికారులు కలిసి కుట్ర పన్ని పేపర్ లీకేజ్ చేసినట్టు విమర్శించారు. బీహార్ గుజరాత్ రాష్ట్రంలో పేపర్‌ను 30 నుంచి 40 లక్షలకు అమ్ముకున్నట్టు ఆరోపించారు. విద్యా విధానాన్ని కాపాడాల్సిన అధికారులే డబ్బులకు ఆశపడి పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను చదువుకు దూరం చేయాలని కుట్రలో భాగంగా పేపర్ లీకేజ్ చేసినట్టు తెలిపారు. జూన్ 14 విడుదల చేయాల్సిన ఫలితాలు జూన్ 4 నాడు ఎవరికి తెలియకుండా ఎందుకు విడుదల చేసారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంసిగ్గు చేటు అని నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా వచ్చాయని ? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమా నాలకు తావిస్తుందో స్పష్టంగా అర్థం అవుతున్నది. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే ఎన్‌టిఏ పరీక్షల పేపర్ అమ్ముకోవడం డార్క్ వెబ్, సోషల్ మీడియాలో పేపర్ అమ్మకానికి పెట్టడం చూస్తే విద్యాను ఎలా వ్యాపారం చేస్తున్నారో తెలుస్తుంది అని అన్నారు. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా అర్థమవుతున్నట్టు కనిపిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొరేట్ అప్ప చెప్పాలని కుట్రలో భాగంగానే పేపర్ లీకేజీ చేపడుతున్నట్టు తెలిపారు. పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ కుమార్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్, బివిఎం జిల్లా అధ్యక్షులు బులెట్, నాయకులు మణికంఠ, భరత్, సాయి, శ్యామ్, రాహుల్ పాల్గొన్నారు.

కనీస మద్దతు ధరలో

రైతులకు ద్రోహం చేయొద్దు

- స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్
- కేంద్ర దిష్టిబొమ్మ దహనం



మాట్లాడుతున్న మూడ్ శోభన్

వివరాలు మెయిన్‌లో..

నవతెలంగాణ-కామారెడ్డి

ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి)లో నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి అబద్ధాలు చెబుతూ, రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ విమర్శించారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కేంద్రం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ.. ఉత్పత్తి వ్యయానికన్నా 50 శాతం ఎక్కువగా కనీస మద్దతు ధరను ఇస్తున్నామని కేంద్రం చెప్పుకుంటోందని అన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి


యోగాసనాలు వేస్తున్న కలెక్టర్

ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు దరిచేరవని, మానసిక ప్రశాంతత లభిస్తుం దని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచానికి యోగ పరిచయం చేసింది మన దేశమేనని, ఈ సంవత్సరం 'నా కోసం సమాజం కోసం యోగ' అన్న అంశంతో కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సంగ్వాన్ వైద్య విద్యార్థులతో కలిసి పలు వజ్రాసనం, పద్మాసనం, ఉష్ట్రాసనం వంటి పలు ఆసనాలు, ప్రాణాయామం చేశారు. అనంతరం కళాశాలను కలియతిరిగి వివిధ విభాగాలను పరిశీలించి వైద్య విద్యార్థులతో ముచ్చటించారు. వైద్య కళాశాలలో వంద మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు కలెక్టర్ కు తెలిపారు. కళాశాల టెర్రస్ పైకి ఎక్కి వైద్య కళాశాలకు కేటాయించిన 20 ఎకరాల స్థలంలో నిర్మితమవుతున్న క్రిటికల్ కేర్, వసతి గృహాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ కో ఆర్డినేటర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, సీవైద్య కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్ సింగ్, యోగా కోచ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లో చీపుర్లు

- అమ్మ బడిని ఊడ్చేదెవరు..?
- అదనపు పనులతో సతమతమవుతున్న జీపీ కార్మికులు
- స్కావెంజర్‌ల నియామకంపై ఎటూ తేల్చని ప్రభుత్వం

నవతెలంగాణ-నిజాంసాగర్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం లక్షల రూపాయలు ప్రభుత్వ బడుల మౌలిక సదుపాయాలకు కేటాయించింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు రంగులు వేస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నారు. కొత్త టాయిలెట్ల ఏర్పాట్లు పాత టాయిలెట్ల రిపేరింగ్ డ్రైనేజీ వ్యవస్థ సరి చేయడంతో పాటు ఎలక్ట్రికల్ పనులు అన్ని కూడా జరిగిపోయాయి. ఇంతవరకు బాగనే ఉన్నా ప్రారంభం తర్వాత పరిశుభ్రత గురించి ప్రభుత్వం ఆలోచించింది లేదు. గత ప్రభుత్వం స్కావేంజర్‌లను తొలగించి అ పనిని జీపీ కార్మికులకు అప్పగించింది. అయితే వారికి జీపీలో అదనపు పనులతో సతమతమవుతున్నారు. దీంతో చివరకు విద్యార్థులే చీపర్లు పట్టే పరిస్థితి నెలకొంది.

తరగతి గదిలో శుభ్రత బడులలో ఉన్న మొక్కలకు నీళ్లు, ప్రాంగణాల పరిశుభ్రత మరి ముఖ్యంగా టాయిలెట్ క్లీనింగ్ పనులను స్కావెంజర్లకు బదులుగా పంచాయతీ కార్మికులకు రెండేళ్ల క్రితం ప్రభుత్వం అప్పగించడంతో పనులు సరిగా జరగడం లేదు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్యం శానిటేషన్ ప్రశ్నార్థకంగా మారింది. విద్యా సంవత్సరం ప్రారంభంలోపే స్కావెంజర్ల వ్యవస్థ పునరుద్ధరణ పై ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఉపాధ్యాయ సంఘాల భేటీలో చెప్పినట్టుగా సమాచారం.

నిజాంసాగర్ మండలంలో మొత్తం 46 ప్రభుత్వ పాఠశాలలు న్నాయి. వీటిలో వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం గతంలో స్కావెంజర్లు ఉండేవారు. 40 మంది లోపు విద్యార్థులు ఉంటే ఒకరిని అంతకంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఇద్దరు కార్మికులకు 2500 చొప్పున వేతనం చెల్లించేవారు.



ఈ వేతనంతో సదరు కార్మికులు నిత్యం పాఠశాలల ప్రాంగణాలు, గదులు, టాయిలెట్లను శుభ్రం చేసేవారు అంతేగాక హైస్కూల్లో వందలాదిమంది విద్యార్థులకు వీరు సేవలు ఎంతో కీలకం కానీ రెండేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్కావెంజర్ల వ్యవస్థను రద్దు చేసింది. దీనితో మండలంలో కార్మికులు ఉపాధి కోల్పోయారు. పాఠశాలలో పరిశుభ్రతను ప్రభుత్వం హెచ్ఎంలు, ఉపాధ్యాయులపై నెట్టేసింది వారి నుంచి వ్యతిరేకత పెరగడంతో ఆ తర్వాత పంచాయతీలకు అప్పగించింది. ఇది వారికి అదనపు భారమే ఈ పనులకు అదనపు చెల్లింపులు కూడా లేవు దీనితో వారు గ్రామాలలోని పారిశుద్ధ పనులన్నీ పూర్తి చేసుకునే వరకు ఉదయం తొమ్మిది అవుతుంది పాఠశాల 9 గంటల లోపు ప్రారంభం అవుతుంది. కార్మికులు పాఠశాల పరిసరాలను కొంచెం ఊడ్చేసి వెళ్ళిపోతున్నారు.


చీపుర్లు పట్టుకొని ఊడుస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్లను, తరగతి గదులను అలానే వదిలేస్తున్నారు దీనితో మండలం లోని పలు పాఠశాలలో విద్యార్థులె తరగతి గదులను ఊడ్చుతూ కనిపిస్తు న్నారు. పొద్దున తరగతి గదులను ఉడ్చేసి మధ్యాహ్న భోజన సమయంలో అన్నం తిన్న తర్వాత పాఠశాల ప్రాంగ ణాన్ని విద్యార్థులు శుభ్రం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలలకు స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కొనసాగుతున్న భగీరథ సర్వే పనులు


సర్వే నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలో మిషన్ భగీరథ సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వెల్మల్ గ్రామంలో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరుగుతు భగీరథ ద్వారా తాగు నీరు అందుతుందా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు కుటుంబ సభ్యుల సంఖ్య, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, లబ్దిదారులతో కూడిన నల్లా ఫొటో, ఇంటి చిత్రం, ఇంటి నెబర్ వంటి వివరాలను అడిగి చరవాణిలో నమోదు చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిరణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రంజిత్ కుమార్, కారోబర్లు ప్రవీణ్ , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్‌కోసం ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామానికి చెందిన భూమన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పారు. వైద్య ఖర్చుల కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.3లక్షల75వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. ప్రభుత్వం నుండి మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని శుక్రవారం బాధితుడికి అందజేశారు. వైద్య సహాయాన్ని అందించిన ముత్యాల సునీల్ కుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు భూమన్న కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

బీడీ రంగ పరిశ్రమను కాపాడాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం జీవన భృతి 4వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని బీడీ రంగ పరిశ్రమను కాపాడాలని, దేశంలో ఉన్న కోటిన్నర కార్మికుల ఉపాధి దెబ్బతినకుండా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఆల్ ఇండియా కమిటీ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల మెడకు ఉరితాడు బిగించిందని ఆయన అన్నారు. పొగ తాగితే ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతూ మరో దిక్కు సిగరెట్ కంపెనీలకు అండగా ఉండటం విచారకరమని ఆయన అన్నారు. స్వదేశీ కుటీర బీడీ పరిశ్రమలో కోట్లాదిమంది పనిచేస్తుంటే వారికి ప్రత్యామ్నాయం చూయించకుండా బీడీ పరిశ్రమను దెబ్బతీసే విధానాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టడం విచారకరమని ఆయన అన్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో ఉందని, అందుకే బీడీ కార్మికులకు గత ప్రభుత్వం జీవన భృతి ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే ఒక్కొక్కరికి జీవన అభివృద్ధి 4వేల ఇస్తామని హామీ ఇచ్చిందని, దాన్ని వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన కోరారు. దేశ సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు ఆదాని, అంబానీ చేతుల్లో పెట్టి, ప్రజలను బజారు కీడ్చుతుందని ఆయన అన్నారు. కేంద్రం కనీస వేతనం 26000 ఉండాలని అంటూనే మరో దిక్కు అతి తక్కువ వేతనాలతో కార్మికుల పొట్ట కొడుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీడికార్మికులకు కనీస వేతన జీవోను ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు చేయడం సాధ్యం కాదని అసెంబ్లీ తీర్మానం చేయాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్మిక సమస్యలపై ఈనెల 20 నుండి 25 వరకు ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చిందని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మిక లోకానికి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ భువనేశ్వర్ మాట్లాడుతూ.. బీడీ కార్మికుల వేతనాలు పెరిగాయని తెలిపారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై నెలలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు డి భూమన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిత, ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ, రాష్ట్ర నాయకులు ఆకుల రాములు, జేపీ గంగాధర్, శివకుమార్, ఐఎఫ్టియూ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నిజామాబాద్ రోడ్డులోగల విశ్వబ్రాహ్మణ సంఘంలో ఈనెల 23న ఆదివారం విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించబడునని పట్టణ విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు మట్టెల ప్రవీణ్, పడకంటి భాను ప్రకాష్ లు శుక్రవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఆ ద్దూరి రవీంద్ర చారి, దశరథ్, రాగి ప్రభాకర్ ముఖ్య సభ్యులు పాల్గొంటున్నారని, ఈ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పాలెపు రాజును పరామర్శించిన ఎంపీ


కుటుంబీకులను పరామర్శిస్తున్నఎంపీ

నవతెలంగాణ-ఆర్మూర్

బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజును శుక్రవారం జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పరామర్శించారు. అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు తండ్రి పాలెపు చిన్న రెడ్డి ఇటీవల మృతిచెందారు పెర్కిట్ లో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రాయన్‌పల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ


ఐలమ్మ విగ్రహం ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి గ్రామంలోని జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గూపన్‌పల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దత్తు, సంజీవరెడ్డి, అరటి రఘు, సుమన్, ఆయా గ్రామాలు, మండలాలకు చెందిన కులసంఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లి శివారులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల చెరువులో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై సుదీర్ రావు శుక్రవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. చెరువులో పడి ఉన్న శవాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. చెరువులో నుంచి శవాన్ని బయటకి తీసి చూసిన తరువాత గ్రామానికి చెందిన వ్యక్తి కాదని, గుర్తు తెలియని వ్యక్తిగా తెలిపారు. శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం


ఆర్మూర్ : జెంటిల్‌కిడ్స్‌లో..


ఆర్మూర్ :విజయ్‌హైస్కూల్లో యోగా చేస్తున్న విద్యార్థులు



నిజామాబాద్ సిటీ: నిశిత స్కూల్లో

- పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్నిశుక్రవారం ఘనంగా నిర్వహించారు.
పాఠశాలల్లో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు.
యోగాచేయడంవల్ల కలిగే లాభాలను యోగానిపుణులు వివరించారు.

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో యోగ దినోత్సం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ యోగ మానవునికి ఎంతో అవసరమని, విజ్ఞానశాస్త్రం ప్రకారం యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానమనని విద్యార్థులకు బోధించారు. యోగ ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుందారం శ్రావణ్, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ చిలుక గంగా ప్రసాద్, పాఠశాల డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ కుందారం సచిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని శాంభవి హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్య నమస్కారాలు, యోగాసనాలు ఉపాధ్యాయులు విద్యార్థులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, మానసిక ఉల్లాసం కలగటమే కాక ఏకాగ్రత పెరిగి, చదువులో బాగా రాణిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల ప్రవీణ్ ప్రసాద్, ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలోని జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్ మాట్లాడుతూ.. యోగ చేయడం వల్ల కలిగే లాభాలను పిల్లలకు వివరించారు. విద్యార్థులు వివిధ రకాల ఆసనాలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోపాల్: మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగతోనే సాధ్యమని, మండల వాసులు అంగలి నవీన్ రెడ్డి. అక్షర, హాస్య, హరిని రెడ్డి తదితరులు అన్నారు. యోగా రోజు చేయాలని, దీంతో ఏ రోగాలు రావని వారన్నారు.

భీంగల్: పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యమందిర్‌లో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్, అనంత్‌రావ్ మాట్లాడుతూ.. యోగాతోనే మనిషి సంపూర్ణ ఆరోగ్యం గా ఉండాగలుగుతారు అని అన్నారు. అనారోగ్య సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా ద్వారా లభిస్తుందని తెలిపారు. 10వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని, ఈ యోగా దినోత్సవాన్ని యోగా హుమినిటి అని నామకరణంను చేయడం జరిగిందన్నారు. యోగాను నిత్యజీవితంలో బాగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. కార్యక్రమంలో జేజే నర్సయ్య అనంత్ రావ్, గణేష్, శ్రీధర్, పిట్ల బాపురావ్, లింబాద్రి, నవీన్, బాలయ్య, చారి, ఫొటోస్టూడియో శ్రీనివాస్, శ్రీను, శ్యామ్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విజయ్ హైస్కూల్‌లో హెడ్ మిస్ట్రెస్ కవితా దివాకర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల యోగా విన్యాసానాలను ప్రదర్శించారు. యోగా వల్ల శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని, జీవితంలో యోగా ఒక అంతర్భాగం కావాలని ప్రధానోపాధ్యాయురాలు టి.కవిత విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇ.సురేశ్, పి.ధర్మపురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో పాఠశాల ప్రభందన కారిణి సభ్యులు రాం కిషోర్ యోగ పై పిల్లలకు అవగాహన కల్పించారు. తదనంతరం పిల్లలతో సూర్య నమస్కారాలు, యోగ ఆసనాలు కూడా చేయించారు. జిల్లా కార్య దర్శి రవి నాథ్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుండి యోగ చేయడం వలన ఆరోగ్యం తో పాటు మేదా శక్తి కూడా పెరుగుతుందని అన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ భాను తేజ, ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ యోగ వల్ల శారీరక, మానసిక వికాసం పెరుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రభందన కారిణి అధ్యక్షులు వంశి కృష్ణ, అభిమన్యు, మాతాజీలు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలోని విద్యా హైస్కూల్లో....

పట్టణంలోని జిరాయత్ నగర్ లో గల విద్యా హై స్కూల్ ఆవరణలో రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రఖ్యాతి గాంచిన యోగా మాస్టర్ హిమబిందు రాజేందర్ మాస్టర్ శాలువా, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపి, కోశాధికారి గోనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శులు డాక్టర్ బెతు గంగాధర్, తులసి పట్వారి, సత్యం ఖాందేష్, సభ్యులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ హై స్కూల్ లో విద్యార్థులతో యోగా చేయించారు. యోగాచేయడం వల్ల కలిగే ఉపయోగాలు పిల్లలకు అర్థం అయ్యేలా ప్రిన్సిపాల్ కేసరి రాజేందర్ వివరించారు.

డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ లో కమాండెంట్ బి. రాంప్రకాష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కు అర్ట్ అఫ్ లివింగ్ యోగా ట్రైనర్స్ బృందం పాల్గొని బెటాలియన్లో అధికారులు, సిబ్బందికి యోగా పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కమాండెంట్ బి. రాంప్రకాష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి యోగా ప్రాముఖ్యత, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుందని, అనునిత్యం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కె.పి. శరత్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి పాల్గొని మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక పరివర్తనకు ఉపయోగపడు తుందన్నారు. ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆనందంతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంపత్ అధ్యాపకులు డాక్టర్ నందిని స్పోర్ట్స్ అధికారి బిఆర్ నేత, డాక్టర్ కిరణ్ రాథోడ్, జూనియర్ అసిస్టెంట్ సురేష్, యోగ గురువు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.అంతకుముందు యోగా గురువు ప్రవీణ్ కుమార్ యోగ ఆసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో జరిగిన జాతీయ సాహస శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు రిజిస్ట్రార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

నిజామాబాద్ సిటీ: యోగా సాధన ద్వారా మనిషి శక్తి మంతుడై మానసిక ఉత్తేజం, ఏకాగ్రత పొందుతారని ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియాంక అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవం నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్‌లో నిర్వహించారు. యోగా శారీరకంగా, మానసి కంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సలువైన సాధనమని అన్నారు. కార్యక్ర మంలో విద్యార్థులు వివిధ రకాల యోగానసనాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు సమలత, గౌతమి, లత, సంధ్య ,జమున, కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

నిజామాబాద్ రూరల్: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని సారంగపూర్ బిఈడి కళాశాల లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సాయిలు మాట్లాడుతూ.. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం 175కు పైగా దేశాల్లో జరుపుకుంటున్నారని అన్నారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, కానీ ఈ రోజుల్లో బయట ఆహారానికి అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నామని అన్నారు. రోజు యోగ ఆసనాలు చేసినట్లయితే అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటామని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ రవీందర్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, సీనియర్ ఆధ్యాపకుడు డాక్టర్ ఆర్. కరుణాకర్, సువర్చల, పోలపల్లి శ్రీకాంత్, హరిత, నరేందర్, లింగమూర్తి, నవీన, బోధనేతర సిబ్బంది పోశెట్టి, నరసింహారెడ్డి, ప్రసాద్, శోభ, సందీప్, శశికాంత్, యాస్మిన్, బిఈడి, ఎంఈడి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం విద్యార్థులు, ఉపాధ్యాయులు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ "యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలగటమే కాక ఏకాగ్రత పెరిగి, చదువులో బాగా రాణిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయకర్తన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది యోగా కార్యక్రమాలు నిర్వహించినట్టు ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ తెలిపారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బంది యోగాసనాలు, యోగ ప్రతినిత్యం పాటించాలని సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, స్టాఫ్ నర్స్ శాంత, రాజేశ్వర్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ పాల్గొన్నారు

ముప్కాల్: మండల కేంద్రంతో పాటు మండలంలో యోగ డే' నిర్వహించారు. ముప్కాల్ కృష్ణావేణి ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో యోగాఆసనాలు వేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. యోగా ప్రతి రెండు పూటలా చేయడం పట్ల ఆరోగ్యంగా ఉంటామమని అన్నారు. మండలంలోని రెంజర్ల, వేంపల్లి, వెంచిర్యాల గ్రామాల్లో సైతం మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు, యువతి, యువకులు, యువజన సంఘం నాయకులు యోగాడేలో పాల్గొన్నారు.


బాల్కొండ: శాంభవి స్కూల్లో


నిజామాబాద్ సిటీ : బ్రిలియంట్ స్కూల్లో



ఆర్మూర్ : కృష్ణవేణి స్కూల్లో యోగా ఆకారంలో కూర్చున్న విద్యార్థులు


నందిపేట్: కృష్ణవేణి స్కూల్లో


డిచ్‌పల్లి : విద్యాహైస్కూల్


ముప్కాల్ : కృష్ణవేణి స్కూల్లో


నిజామాబాద్‌సిటీ :ఫ్యూచర్‌కిడ్స్‌లో..

గ్రామ దేవతలకు జలాభిషేకం



నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్వర్యంలో గ్రామ దేవతలకు గంగ జలాభిషేకం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా గంగాజలాన్ని ఊరేగింపుగా తీసుక వచ్చి గ్రామ దేవతలకు అభిషేకం చేశారు. వర్షాలు సవృద్ధిగా కురవాలని, పంటలు పండాలని, పశు, పక్షులు, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలను కోరారు.

కార్యక్రమంలో గ్రామ కమిటీ అద్యక్షులు నరేందర్, ఉపాధ్యక్షులు ఉరెడి నరేష్, అనిల్, మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామస్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించిన జడ్పిటిసి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని లింగంపల్లి కలాన్‌వద్ద పోచారం ప్రధాన కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను శుక్రవారం ఎంపీపీ టేకులపల్లి వినీత దుర్గారెడ్డి, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 51 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉండాలని నాణ్యతలో లోపం ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు.



పనులు పరిశీలిస్తున్న జడ్పిటిసి

విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఐఐఎం సబల్పూర్ ఒడిశాలో ఎంబీఏ సీటు సాధించిన మెల్లకుండా తండా గిరిజన విద్యార్థిని రమావత్ వీణను శుక్రవారం జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన రమావత్ వీణ ఎంబీఏ సీటు సాధించడంలో తనదైన కీర్తి చాటుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాగా చదివి తండాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కేశ్లివాసురం, గోవింద్ విటల్ తదితరులున్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న జెడ్పిటిసి

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచండి

- అర్హులైన రైతులందరికి ప్రయోజనం చేకూర్చాలి
- అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-బోధన్

ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతుకూ ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోధన్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆయా మండలాలలో ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా ఆయా మాడ్యూల్స్‌లో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులపై చర్చించారు. వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. తహసీల్దార్లు తమ లాగిన్‌లో ఏ ఒక్క ధరణి దరఖాస్తు సైతం పెండింగ్‌లో ఉండకుండా నాలుగు రోజుల వ్యవధిలోపు అన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించారు. మ్యుటేషన్, సక్సేషన్, నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్, పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్, టీఎం-33 తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్‌కు ఫార్వార్డ్ చేయాలని సూచించారు. దరఖాస్తుల సత్వర పరిశీలన కోసం అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని బోధన్ ఆర్డీఓను ఆదేశించారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందడంతో పాటు భూమి హక్కులు, ఇతరత్రా అనేక అవసరాలకు పట్టాపాస్ పుస్తకాలు ఆవశ్యకంగా మారాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ధరణి ద్వారా దరఖాస్తులు చేసుకున్న రైతుల అర్జీలను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులైన వారికి ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అప్పుడే అటు ప్రభుత్వానికి, ఇటు అధికారులకు మంచి పేరు వస్తుందన్నారు. బోధన్ నియోజకవర్గం పరిధిలో 10,013 దరఖాస్తులు రాగా, ఇప్పటికే 8592 దరఖాస్తులు పరిష్కరించారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మిగతా 1421 దరఖాస్తులను సైతం వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బోధన్ నియోజకవర్గం పరిధిలో అర్హత కలిగిన ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయించేందుకు కలెక్టర్‌ను ఆహ్వానించి రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించినట్టు తెలిపారు. అన్నీ మాడ్యూల్స్‌లో దాఖలైన ధరణి దరఖాస్తులను నాలుగైదు రోజుల్లోపు క్లియర్ చేయాలని అధికారులకు గడువు విధించారు. సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఊట్‌పల్లి చెరువు తూము మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి




ఎమ్మెల్యేకు వినతినిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఊట్‌పల్లి గ్రామ ఊర చెరువు అలుగు తూము మరమ్మతులు చేపట్టాలని కోరుతూ శుక్రవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డికి రైతులు విన్నవించారు. వర్షాకాలం దృష్ట్యా రైతులకు ఇబ్బంది కలగకూడదని సమస్య విన్నవించగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులకు వెంటనే తూము మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కాలనీలో వేలాడుతున్న విద్యుత్ తీగలు



వేలాడుతున్న విద్యుత్ తీగలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని నవీపేట్ కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. గత 35 సంవత్సరాల క్రితం కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ పోల్స్ వంగిపోయి, తీగలు కిందికి వేలాడుతున్నాయని వర్షాకాల సమయంలో ఒక దానికి ఒకటి విద్యుత్ తీగలు ఆనుకొని అంతరాయం ఏర్పడుతుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఒక పోల్ నుంచి మరో పోలుకు ఉండే విద్యుత్ తీగలు నాలుగు చోట్ల జాయింట్ చేసి ఉన్నాయని గాలుల కారణంగా ఎక్కడ తెగిపోయి ప్రజలపై పడుతుందోనన్న భయంతో జీవిస్తున్నామని తెలిపారు. విద్యుత్ తీగలను మార్చాలని విద్యుత్ ఏఈకి, సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ప్రమాదాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఐఐటీలో గిరిజన విద్యార్థి ర్యాంక్

నవతెలంగాణ-లింగంపేట్



మండలంలోని ఎక్కపల్లి తాండకు చెందిన గిరిజన విద్యార్థి ఐఐటిలో ర్యాంక్ సాధించారు. ఎక్కపల్లి తాండకు చెందిన గిరిజన విద్యార్థి సభావాత్ అరుణ్ సింగ్ గురువారం సాయంత్రం జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియాలో 135వ ర్యాంకు సాధించారు. ఐఐటి ఖరగ్‌పూర్‌లో సీట్ సాధించారు. ఎక్కపల్లి తాండకు చెందిన గోవింద్ అనిత కుమారుడు తండ్రి ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. కుమారుడు ఐఐటీలో దేశంలో 135వ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు బంధుమిత్రులు అభినందించారు.

ఎట్టి పరిస్థితుల్లో 26లోగా పూర్తవ్వాలి

- అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తీరు పట్ల అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని బంజపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శుక్రవారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పనులు సకాలంలో పూర్తికాకపోవడం పట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులన్నీ జూన్ 26లోపు పూర్తిచేయాలని ఆయన ఎంపీడీవోను ఆదేశించారు. విద్యార్థులందరికీ అన్ని సదుపాయాలు వినియోగంలోకి రావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజ్, ఎంపీడీవో గంగాధర్, ఎంపీఓ యాదగిరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పనులను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్

కొనసాగుతున్న డైనింగ్ హాల్, తాగునీటి సౌకర్యం పనులు



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా తాగునీటి సౌకర్యం, డైనింగ్ హాల్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీవో కమలాకర్ శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిమిత్తం డైనింగ్ హాల్, నీటి సమస్యతో అతలాకుతలం అవుతున్న విద్యార్థుల నిమిత్తం గత సంవత్సరం అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా రూ.45వేల నిధులతో చేపట్టగా పనులు ముమ్మరంగా కొనసాగుతూ 2, 3 రోజులలో విద్యార్థులకు వినియోగంలోకి తేనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ మొగులయ్య, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, ఉపాధిహామీ ఎపిఓ శివ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సజ్జనపల్లి పాఠశాలలో నూతనంగా బదిలీపై వచ్చి విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ప్రాథమికోన్నత పాఠశాల సజ్జనపల్లిలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయుల స్వాగత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయుడు సాయన్న, ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ భవాని, ఉపాధ్యాయులు దామోదర్, సత్యనారాయణ, రవి, పద్మ, ప్రతిమ, కవిత, సంగమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఐఏఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షులు రాహుల్

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులకు అందించే పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఐఏఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షులు రాహుల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలన్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలలో, కళాశాలలలో ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కామన్ ఫీజు విధానం తీసుకురావాలని కోరారు. దాదాపు గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, దాంతో పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లు చాలా చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, దీనివల్ల సౌకర్యాలు కరువై విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున తక్షణమే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గంగాసింగ్, రాజన్న, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

డ్రమ్ సీడర్‌తో తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారి

నవతెలంగాణ-నిజాంసాగర్

డ్రం సిడర్ ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని వ్యవసాయ విస్తీర్ణ అధికారి రేణుక అన్నారు. శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో రైతులకు డ్రం సిడర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పద్ధతి ద్వారా నారుమడి, నాటువేసి కూలీల ఖర్చు తగ్గించవచ్చునని, నేరుగా వరిని సాగుచేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని ఆమె రైతులకు తెలిపారు. నారుమడిలో కాండం తొలిచేపురుగు నివారణకు ఎలాంటి ఎరువులు వాడాలో రైతులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మల్లూరు గ్రామ రైతులు మౌలానా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లొంక పెరుమాళ్ళ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భిక్కనూర్



పట్టణంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న లొంకా పెరుమాళ్ళ ఆలయంలో శుక్రవారం భక్తులు సింధూరపూజ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వటసావిత్రి వ్రతం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో వటసావిత్రి వ్రతాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని వటవృక్షానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

త్రివేణి సంగమంలో భక్తుల సందడి

- ఏరువాక పౌర్ణమి సందర్భంగా..

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఏరువాక సత్యగంగ పౌర్ణమిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్నానాలను ఆచరించారు.

గోదావరి తీరాన రామార్చన మహాయజ్ఞం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం తీరంలో సీతారాం త్యాగి మహారాజ్ రామర్చన మహాయజ్ఞాన్ని నిర్వహించారు. సత్యగంగ పౌర్ణమి పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. వేదమంత్రాలతో పుణ్య దంపతుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. గోదావరి నదిలో స్నానాలు ఆచరించిన వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బి.రమేష్, రాఘవేందర్, గోపాల్‌రెడ్డి, రమేష్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ



అందజేసిన దుస్తులతో విద్యార్థులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠశాల యూనిఫాంలను సొసైటీ చైర్మన్ రాజాగౌడ్ విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్నదేవి, సిఆర్‌పి ఈశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థికి అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు బలరాం

నవతెలంగాణ-రెంజల్

ఇటీవల నిర్వహించిన జాతీయ మిల్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన 9వ తరగతి విద్యార్థి సిహెచ్ శివకుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం శుక్రవారం అభినందించారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు 48 వేలు బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాం, ఉపాధ్యాయులు సురేష్, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాకే సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలి

- ఎంసిపిఐయు డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి

గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాకే ప్రభుత్వం సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని ఎంసిపీఐయు జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సంస్థ గత ఎన్నికలకు వెళ్లడం సరైన పద్ధతి కాదన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానన్న ప్రభుత్వం ఇప్పటివరకు రెండు హామీలు మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకుందని ఆయన విమర్శించారు. అలాగే రుణమాఫీ విషయంలో ఎటువంటి స్పష్టత రాలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పరుశురాం, నరసింహులు, శోభ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఫిట్నెస్‌లేని బస్సులను సీజ్ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో ఆర్టీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ... ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల కళాశాలల బస్సుల ఫిట్నెస్ పరీక్షించాలని డిమాండ్ చేశారు. ఒకట్రెండు బస్సులను మాత్రమే యాజమన్యాలు ఫిట్నెస్‌కు పంపి మిగిలినవి పంపడం లేదని తెలియజేశారు. ఎక్స్‌పీరియన్స్, లైసెన్సుఎటువంటి మత్తు, మాదకద్రవ్యాలు లాంటి అలవాట్లు లేని వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. అజాగ్రతగా, అతివేగంగా డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను బస్సులో కుక్కకుండ విద్యార్థికి ఒక సీటు చొప్పున ఉండాలని డిమాండ్ చేశారు. రెండు నెలలకు ఒకసారి ఫిట్నెస్ పరీక్ష చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు, ఆర్టీవో అధికారులు డ్రైవర్లకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి. చందు, జిల్లా నాయకులు మహిపాల్, నసీర్, శివరాజ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.2.11 లక్షల విరాళం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పద్మ-కిషన్ దంపతులు రెండు లక్షల పదకొండు వేల పదహారు రూపాయలను అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం తనవంతుగా ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు విరాళం అందజేసిన ఎంపీటీసీ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దాతలు ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల విజయ్, కంచు గంగాధర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్, నర్సయ్య, గోపు రమేష్, కుమ్మరి భూమన్న తదితరులు పాల్గొన్నారు..

నీట్ విద్యార్థులతో ర్యాలీ



నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ అధ్వర్యంలో పట్టణంలోని సివిఆర్ కాలేజ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నీట్ విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నరేందర్, ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధీనంలో నడుస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బోర్డ్‌ను వెంటనే రద్దు చేసి సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పెదవి విప్పి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కేంద్రం రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కాపాడి నీట్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలద్వారా నిర్వహించాలని అన్నారు. కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించి పరీక్షను నిర్వహించాలని కోరారు. తప్పు చేసిన కోచింగ్ సెంటర్లను శాశ్వతంగా నిషేధించి పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిని చట్ట పరంగా శిక్షించాలని అన్నారు. బాధిత నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి ముట్టడికి వెనకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అవినీతి, అసమర్థ ఎన్‌టిఏ సంస్థను ప్రక్షాళన చేయాలి

- ఏబీవీపీ డిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నీట్, నెట్ పరీక్షలు నిర్వహించడంలో విఫలమైన అవినీతి అసమర్థ ఎన్‌టిఏ సంస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ లో ఎన్‌టీఏ దిష్టిబొమ్మ ను ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భగా జాతీయ కార్యవర్గ సభ్యులు బి. శివ మాట్లాడుతూ.. దేశంలో ప్రతిష్టాత్మక పరీక్షలైన నీట్, నేట్ పరీక్షల్లో నెలకొన్న అవకతవకలపై సిబిఐతో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు గుర్తించడానికి సిబిఐ విచారణకు ఆదేశించటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. నీట్, నెట్ పరీక్షలు నిర్వహించడంలో విఫలం అయిన ఎన్‌టీఏ సంస్థను పూర్తి ప్రక్షాళన చేసి బాధ్యులైన అధికారులను వెంటనే తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం యూనివర్సిటీ అధ్యక్షులు సాయికుమార్, కార్యదర్శి అమృత్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఉపాధ్యక్షులు పావని, అనిల్, ప్రమోద్, హరినాథ్, బాంధవ్య, మహర్షి, అజయ్, సాయినాథ్, శివ విద్యార్థులు పాల్గొన్నారు.

మండల సమస్యల ఏకరువు పెట్టిన జడ్పీటీసీ

- జిల్లా సర్వసభ్య సమావేశంలో విన్నపం

నవతెలంగాణ-ఏర్గట్ల



మాట్లాడుతున్న జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏర్గట్ల జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఆయా శాఖల అధికారులకు తన వాణిని వినిపించారు. మండలంలోని గుమ్మి ర్యాల్ గ్రామంనుండి హైదరాబాద్‌కు గతంలో ఉదయం 5 గంటలకు బస్ సౌకర్యం ఉండేదని, అర్ధాంతరంగా బస్ సేవలు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం బస్‌ను పునరుద్ధరించాలని ఆర్టీసీ ఆర్ఎంకు తెలిపారు. ఈ విషయమై ఆర్టీసీ ఆర్ఎం స్పందించినట్లు జడ్పీటీసీ తెలిపారు. మండలకేంద్రంలో కస్తూర్బా భవనం గతంలో అద్దె భవనంలో కొనసాగిందని, ఈ సంవత్సరం అత్యంత, ఆధునిక హంగులతో పాఠశాల ప్రారంభం అయ్యిందని తెలిపారు. స్వంతంగా నూతన భవనం నిర్మించినప్పటికి 6 నుండి 10 వతరగతి వరకు 200 మంది విద్యార్థులకే అనుమతి ఉందని తెలిసిందని అన్నారు. పేద పిల్లలు అందులో చదువుకోవాలని అనుకుంటున్నారని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య అందరికి అందాలని, పేద విద్యార్థుల కోసం ఇంకో 50 మందిని పాఠశాలలో చేర్చుకొని 250 మంది విద్యార్థులకు అనుమతి కల్పించవలసిందిగా డీఈఓను, సబ్ కలెక్టర్‌లను కోరానని, వారు సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.

బిఎడ్ సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్, రీకౌంటింగ్‌కు షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని బి.ఎడ్ మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు యూనివర్సిటీ పరీక్షల విభాగం రివాల్యుయేషన్ తేదీని శుక్రవారం ప్రకటించింది. ఈనెల 27 లోపు రీవాల్యుయేషన్ గాని రీ కౌంటింగ్ కానీ కోరిన విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపారు. ఒక్కొక పేపర్ రివాల్యుయేషన్ రూ.500 , రీ కౌంటింగ్ కు 300 రూపాయలు చెల్లించాలని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణ తెలిపారు.

అర్ఎస్ఈటిఐలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అంతర్జాతీయ యోగా దినోత్సవం తో పాటు రక్తదాన శిబిరంలో డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఘనపూర్ గ్రామ శివారులోని ఎస్బిఐ అర్ఎస్ఈటిఐ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ ఆంజనేయులు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీశైలం పాల్గొని శిక్షణలో ఉన్న వీడియో గ్రాఫర్స్ ఫోటోగ్రాఫర్స్ ఎలక్ట్రీషన్ బ్యాచ్ విద్యార్థుల్లో యోగాసనాలు చేయించి యోగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రక్తదాన ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ ,భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నవీన్, రంజిత్, రాజశేఖర్, రవి, లక్ష్మణ్ తో పాటు శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

పుడమి పండగ.. సాగు పండుగ

- నేడు ఏరువాక పౌర్ణమి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



దేశానికి అన్నం పెట్టేది రైతే... సాంకేతికంగా ఎంత ప్రగతి సాధించినా... ఎన్ని ఆవిష్కరణలు చేసినా... కర్షకుడు భూమి దున్ని పంటలు పండించకపోతే ప్రజల ఆకలి తీరదు. అటువంటి రైతన్న పంటల సాగుకు ఉపక్రమించే పండగ రోజే ఏరువాక పౌర్ణమి. ఏటా జ్యేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఏరువాక పండుగ నిర్వహించుకుంటారు.

వ్యవసాయ పనులకు శ్రీకారం...

రైతులు తమ వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ముందుగా ఏరువాక పౌర్ణమి రోజున తమ పొలాల్లో భూమిపూజ చేస్తారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం. నాగలి కట్టి, కాడెద్దులతో దుక్కిదున్నటాన్ని ఏరువాక అంటారు. ఏరు అంటే దున్నటానికి సిద్ధం చేసిన నాగలి అని, ఏరువాక అంటే ఎద్దులను కట్టి పొలం దున్నే పనులు ప్రారంభించటమని అర్థం. తొలకరి జల్లుల ఆగమనాన్ని ఆహ్వానిస్తూ రైతన్నలు ఆనందోత్సాహాల మధ్య అరక దున్ని పొలం పనులు మొదలు పెట్టటమే కాకుండా కొన్నిచోట్ల ఎడ్ల పందాలను సైతం నిర్వహిస్తారు.

రైతన్నల ప్రత్యేక పూజలు...

భారతీయులు పాటించే సంప్రదాయాలన్నీ ప్రకృతితో మమేకమై ముడిపడినవే. పంట పండాలంటే దానికి అనువుగా భూమిని సిద్ధం చేసుకోవాలి. భూమిని దేవతగా భావించి రైతులంతా తమ పొలాల్లో భూమిపూజ చేస్తారు. ఏరువాక పూర్ణిమ వర్ష రుతువుకు ఆరంభ సూచిక. పౌర్ణమి అందరికీ ఇష్టమూ, ఆరాధ్యమే అయినందున దీనికి అత్యంత ప్రాధాన్యం ఉంది. వర్ష రుతువు వ్యవసాయ పనులకు ఆరంభ దశ కాబట్టి రైతన్నలు ఉదయమే తమ దుక్కిటెడ్లను శుభ్రం చేసి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. వాటికి గజ్జెలు కట్టి పూలతో అలంకరిస్తారు. తర్వాత నాగలి/కాడికి, ఎడ్లకు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యంగా చేసిన పొంగలిని తినిపిస్తారు. సామూహికంగా రైతులంతా తమ ఎడ్లను తోలుకుని పొలాలకు వెళ్తారు. కొత్త వ్యవసాయ సంవత్సరం ఆరంభం ఏరువాక అతి ప్రాచీనమైన చరిత్ర గల పండుగ. హాలుడు రాసిన 'గాథా సప్తశతి'లోనూ శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఏరువాక గురించి, రైతన్నల గురించి ప్రస్తావన వచ్చిందని చెబుతారు. ఇదే రోజున రైతుల ఇళ్లలో పని చేసే పాలేర్లు, పనివాళ్ల సంవత్సరం ఒప్పందం ముగిసి కొత్త సంవత్సరం మొదలవుతుంది.

బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- ఎంపీ అరవింద్
- మాధవనగర్, మామిడిపల్లిలో ఆర్ఓబీ పనులు పరిశీలిన

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/మాక్లూర్



మాధవనగర్‌వద్ద పనులను పరిశీలిస్తున్న ఎంపీ

మాధవ్ నగర్ ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ధర్మపురి అరవింద్ ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సూచించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాధవ నగర్‌లో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎంపీ ధర్మపురి అరవింద్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులపై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు 90శాతం పూర్తయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల రైల్వే ఆర్ఓ బ్రిడ్జి పనులను నిజామాబాద్ ఎంపి డి. అరవింద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని, బ్రిడ్జి మ్యాప్ చూశారు. బ్రిడ్జిని అందుబాటు లోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్, ప్రవీణ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

- హాజరుకానున్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండల సర్వసభ్య సాధారణ సమావేశం శనివారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సర్వసభ్య సమావేశానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపీపీ నర్సయ్య అధ్యక్షతన ఈ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉంటుందని తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు పాల్గొనాలని వివరించారు అన్ని శాఖల అధికారులకు గత కొన్ని రోజుల ముందే సమాచారం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వారి శాఖ ద్వారా మండలంలో చేసిన కార్యక్రమాల వివరాలను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

ఘనంగా కాంతి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు



కేక్‌కట్‌చేస్తున్న కరస్పాండెంట్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హైస్కూల్‌లో శుక్రవారం పాఠశాల 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ.. గత పాతిక సంవత్సరాల్లో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నామని, విద్యారంగంలో వచ్చిన పెను మార్పులను అర్థం చేసుకుంటూ విద్యార్థుల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యను అందిస్తూ పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థులను తయారు చేస్తూ ముందుకు సాగామని అన్నారు. ఈ ప్రయాణంలో తమ వెన్నంటి సాగిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, నాన్ టీచింగ్, స్టాఫ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఈనాటికి తమకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉంటారని, వారి విజయాలను చూసి గర్వంగా ఉంటుందని, వారి అభినందనలు మరింత బాధ్యతను పెంచుతుందని, ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థినీ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎంపీకి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన ధర్మపురి అరవింద్‌ని బిజెపి మండల ఉపాధ్యక్షుడు దత్తాద్రిగౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకేను అందజేశారు. ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బట్టి దత్తాద్రిగౌడ్, చంద మియాబాగ్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, సికింద్రాపూరు భూమన్న, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల కోసమే అధికారులతో సమావేశం

- షబ్బీర్ అలీని తప్పుబట్టిన ఎమ్మెల్యే ధన్‌పాల్ తీరును ఖండించిన గడుగు గంగాధర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న గడుగు గంగాధర్

ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి షబ్బీర్ అలీ ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ అన్నారు. శుక్ర వారం కాంగ్రెస్ భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడుగు గంగాధర్ మాట్లాడుతూ.. మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ సలహాదారుడు హోదాలో ప్రభుత్వ అధికారులతో సమావేశం అయితే దానిని తప్పుపడుతున్న బిజెపి ఎమ్మెల్యే ధన్‌ప్పాల్ సూర్యనారాయణ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షబ్బీర్ అలీని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విభాగాలకు సలహాదారుడిగా నియమించారని, కావున షబ్బీర్ అలీ ప్రభుత్వ అధికారులతో సలహాదారుడు హోదాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవడానికి మీటింగ్ నిర్వహిస్తే దానిని తప్పుపడుతున్న బిజెపి నాయకుల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వంలో హోదా ఉన్న వ్యక్తిగా ఎక్కడైనా ప్రజల సమస్యల పట్ల మీటింగ్ పెట్టే అర్హత షబ్బీర్ అలీకి ఉందని ఆయన తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యేగా ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రజల సమస్యల గురించి పట్టించుకోరా..అని ప్రశ్నించారు. నిజామాబాద్ అర్బన్‌లో షబ్బీర్ అలీ ఓడిపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో నిజామాబాద్ అర్బన్‌లో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేశారని, ప్రజలకు సంబంధించిన సమస్యలు ఏవైనా గాని ఆసుపత్రి సమస్యలు గానీ, డివిజన్లో అభివృద్ధి పనులు గాని ఇతర ఏ సమస్యలు ఉన్న పరిష్కరించడానికి క్యాంప్ క్యారాలయాన్ని షబ్బీర్ అలీ ప్రారంభించారని ఆయన అన్నారు. బిజెపి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణను కాదని, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కావున ప్రజలను విభజించి చూడకుండా నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వంతో కలిసి కృషి చేయాలని గడుగు గంగాధర్ సూచించారు. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని, గడిచిన ఆరు నెలలో మూడు నెలలు ఎన్నికల కోడ్ ఉండడం వల్ల పథకాలు అమలు కాలేదని, మిగిలిన మూడు నెలల్లో మూడు గ్యారెంటీ హామీలను నెరవేర్చామని, మిగతావి కూడా త్వరలోనే నెరవేరుస్తామని గడుగు గంగాధర్ అన్నారు. ధనపాల్ విమర్శలు చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, దానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరం సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. అంతేకానీ కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ఊరుకోమని అభివృద్ధి కొరకు సహకారం అందిస్తామని, షబ్బీర్ అలీ గారు జిల్లా సమస్యలు తెలుసుకోవడానికి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడానికి మాత్రమే ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డిల్లి భక్తవత్సలం, జావేద్ అక్రమ్,కొడపు శరత్ పాల్గొన్నారు.

పాలీసెట్ వెబ్ ఆప్షన్ ఆన్‌లైన్ చేసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికి సంబంధించిన పాలిసెట్ - 24 మొదటి విడత కౌన్సిలింగ్ కొరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈనెల 22 నుండి 25 వరకు ఉంటుందని జిల్లా సమన్వయకర్త సి. శ్రీరామ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. స్లాట్ బుకింగ్ ఈనెల 24 వరకు ఉంటుందని సూచించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ ముగిసిన విద్యార్థులు వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. వెబ్ ఆప్షన్ కు ఈ నెల 22 నుండి 27 వరకు ఉంటుందని వివరించారు పాలిసెట్ కౌన్సిలింగ్ మరింత సమాచారం కొరకు సిస్టమ్ అడ్మిన్ కె. భాను చందర్ ను సంప్రదించవల్సించని, మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ ను https://tgpolycet.nic.in సంప్రదించారని అన్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

- ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-నిజామాద్‌సిటీ

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల ఎలాంటి సానుకూల చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. సరిపడా అన్నిరకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు, రుణాలను అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లాలో ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు వేయాలో వాటి వివరాలు తెలిపి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం ప్రకటించిన పంటలకు మద్దతు ధరలు రైతులను ఆదుకొని వారికి మద్దతుగా ఉన్నట్టు లేవని అన్నారు. దేశంలో 100పైగా పంటలు పండిస్తే కేవలం కేంద్ర ప్రభుత్వం 14 రకాల, పంటలకు మాత్రమే ఎంఎస్పీ మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుందని వేల్పూర్ భూమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులకు అదనంగా 50శాతం కలిపి ఇస్తున్నట్లు రైతులను మోసం చేసిందని అన్నారు. వరికి కేవలం 117 రూపాయలు మాత్రమే పెంచిందని, మిగతా పంటలకు ఈ విధంగానే ఉందని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ సూచన మేరకు 50శాతం పెట్టుబడిపై అదనంగా 50శాతం కలిపి ధరలు ఇవ్వాలని రైతాంగ ఉద్యమం డిమాండ్ చేసిందన్నారు. దానిని పార్లమెంట్లో చట్టబద్ధత చేయమని కోరిందని, రైతాంగాన్ని రుణ విముక్తి చేయాలని అడిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి రైతాంగ సమస్యలను పరిష్కరించడం లేదని, పసుపు, చెరుకునకు మద్దతు ధరలలో చోటు దక్కలేదన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో గల రెండు చక్కర ఫ్యాక్టరీలను తెరిపించి ప్రభుత్వమే నడిపించాలని, పసుపు బోర్డును, ఆర్మూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, రైతులకు రెండు లక్షలలోపు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా పంటల పథకాన్ని అమలు చేయాలని. అన్ని రకాల పంటలకు దొడ్డు వడ్లకు కూడా ప్రభుత్వం ప్రకటించిన విధంగా 500 రూపాయలు బోనస్‌ను ఇవ్వాలన్నారు. ధరణి సమస్యలు పరిష్కరించాలి. పార్ట్- బి లో ఉన్న రైతుల పాత పాస్ బుక్కుల స్థానంలో కొత్తగా డిజిటల్ పాస్ బుక్కులు ఇచ్చి వారికి రైతుబంధు బీమాను వర్తింప చేయాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి , రోజుకు వారికి 600 రూపాయలు కూలీగా ఇవ్వాలి. అడిగిన ప్రతివారికి జాబు కార్డు ఇవ్వాలని అన్నారు. ధర్నాలో జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, బి. సాయిలు, తడకల కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శులు ఎల్. పర్వయ్య , బి.దేవస్వామి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గోపాల్, గుండ్ల నాగేష్ , రాపాని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
5
శనివారం | జూన్ 22, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత : డీఈవో దుర్గాప్రసాద్



నవతెలంగాణ-ఎడపల్లి

ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గానూ అత్యధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. మండలంలోని జానకంపేట్ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్సన్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో బాలబాలికల సంఖ్యను అత్యధికంగా పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాలకు వచ్చే బాలబాలికలకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసిన మందులు విక్రయించొద్దు

- జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి
- మెడికల్ షాపుల తనిఖీ

నవతెలంగాణ-లింగంపేట్



మెడికల్‌ను తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

మెడికల్ షాపుల్లో గడువు ముగిసిన ట్యాబ్లెట్లను విక్రయించవద్దని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు మెడికల్ షాపులను జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా మత్తు పదార్థాల సంబంధించిన టాబ్లెట్లను విక్రయించవద్దని ఆయన సూచించారు. మెడికల్ షాప్‌లో ఏ టాబ్లెట్లు విక్రయిస్తున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిషేధిత మందులు, అబార్షన్‌కిట్స్, నిద్రమాత్రలు విక్రయించొద్దని ఆయన సూచించారు.

ధృడంగా ఉండేందుకు యోగ

- ఏసీపీ శ్రీనివాస్
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ఆసనాలు వేసిన పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ధృడంగా ఉండేందుకు యోగ అవసరమని.. యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల యోగాసనాలు వేశారు.

బోధన్ : పట్టణంలోని విజయసాయి హైస్కూల్‌లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగనాథ్, ఏసీపీ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. యోగా దినచర్యలో ఒక భాగమని ప్రతి విద్యార్థి దాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం బోధన్ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి, మానసికంగా ధృఢంగా ఉండటానికి యోగ ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో యోగా మాస్టర్ సాయిలు, ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, లయన్స్ క్లబ్ ఆచనపల్లి సభ్యులు రామకృష్ణ, మేనేజర్ చక్రవర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్నూర్ : ప్రతి ఒక్కరూ యోగా వ్యాయామాలు చేస్తే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బిజెపి మండల అధ్యక్షులు తెప్పవారు తుకారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కార్మేల్ హైస్కూల్లో యోగాసనాలు వేశారు. యోగ మాస్టర్ ఓం సంజు యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.

ఎడపల్లి : ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మనసు ప్రశాంతతకు యోగ ఎంతో దోహదపడుతుందని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో వైద్య సిబ్బందితోపాటు, ఇందిరా క్రాంతి పథకం అధికారులు సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అలాగే మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.





పిట్లం : యోగాసనాలు వేయిస్తున్న ఎంఈవో.. ఎడపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో యోగా చేస్తున్న వైద్యసిబ్బంది

కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా మాస్టర్ క్రాంతి కుమార్, శ్రీనివాస్ విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోతంగల్ : మండల కేంద్రంలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డా.రాధిక, డా.కరణ్, డా.విఠల్‌రాజ్, ఫార్మాసిస్ట్ పురుషోత్తమ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పిట్లం : యోగా ఆత్మధైర్యం పెంపొందిస్తుందని ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో దేవిసింగ్, ఆర్య సమాజ్ యోగా గురువులు ఆచార్య శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, ఆర్య సమాజ్‌లలో యోగాసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రూప్‌సింగ్, హట్ట సింగ్, ప్రకాష్, నారాయణ, ప్రమోద్ కుమార్, సంతోష్‌రెడ్డి, అరుణ, సెవంత బాయి, సిఆర్‌పి హైమద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు యోగాలో పాల్గొన్నారు. ప్రతిరోజు వారికి ఈ యోగా కార్యక్రమాన్ని 30 నిమిషాల పాటు యోగ తరగతులను నిర్వహించనున్నట్టు ప్రధానోపాధ్యాయులు బలరాం, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

యోగాలో పాల్గొన్న దివ్యాంగులు..

మండలంలోని సాటాపూర్ భవిత దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగులకు యోగ శిక్షణను అందించినట్టు పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథ్ మహాజన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, బ్రహ్మం, మహేందర్, శైలజ, ముత్యమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఉదయం 7 గంటలకు బిజెపి సదాశివనగర్ మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. బీజేపీ మండల నాయకులు, మోర్చాల నాయకులు, వివిధ పదాధికారులు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామారెడ్డి : ఆరోగ్యానికి యోగ ఎంతో దోహదపడుతుందని అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పలు పాఠశాలల ఉపాధ్యాయులు అన్నారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పాఠశాలలో విద్యార్థులచే యోగా ఆసనాలను వేయించారు.

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో యోగా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రామారెడ్డి : యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

కత్తిపోటుకు గురైన వృద్ధుడు మృతి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని రాఘవపల్లిలో జరిగిన కత్తిపోటుకు గురైన నార్ల నాగయ్య (55) అనే వృద్ధుడు శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఈనెల 18న రాఘవపల్లిలో కత్తిపోటుకు గురైన నార్ల నాగయ్య గత మూడు రోజుల నుంచి ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం నాగయ్య మృతి చెందాడు.

యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామానికి చెందిన చిత్తరి సంతోష్ (25) అనే యువకుడు అదృశ్యమైనట్టు తల్లి చిత్తారి పోసాని శుక్రవారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. చిత్తరి సంతోష్ ప్రైవేట్ వ్యక్తుల వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 17.06.2024న ఉదయం 7:30 నిమిషాలకు కిరాయికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి సాయంత్రం వరకు రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. తమ బంధువుల ఇండ్లలో, స్నేహితుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లి చిత్తారి పోసాని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

- ప్రజలు సహకరించాలి : ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భిక్కనూర్

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తరచూ బోరు మోటర్లు చెడిపోతున్నాయని.. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని.. సమస్య పరిష్కారమయ్యేవరకూ ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని కంచర్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో తరచూ విద్యుత్ అంతరాయం హెచ్చుతగ్గుల కారణంగా బోరు మోటర్లు చెడిపోవడంతో గురువారం ఆయన గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం, లో, హై వోల్టేజ్, ఇష్టానుసారంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించే మార్గంలో ఇష్టం వచ్చిన చోట విద్యుత్ పోల్‌ను ఏర్పాటు చేయడం వంటి నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి స్వప్న తదితరులున్నారు.

వికలాంగులకు ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి

నవతెలంగాణ-నిజాంసాగర్

వికలాంగ విద్యార్థులకు క్రమం తప్పకుండా వ్యాయామం నిర్వహించాలని ఫిజియోథెరపీ డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న 8 మంది వికలాంగ విద్యార్థులకు మండల విద్యావనరుల కేంద్రంలో ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇంటి వద్దనే చిన్నచిన్న వ్యాయామ ఆసనాలను చేయించినట్లయితే వారి అవయవలోపం క్రమేపి తగ్గుదల ఉంటుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టి గైని చిన్న సాయిలు, సునీల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జడ్పిటిసి తిరుమల్‌గౌడ్ మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. మన ఊరు మనబడిలో భాగంగా నిర్మాణం చేసిన అదనపు గదులకు కాంట్రాక్టర్ రంగులు వేయకపోవడం, ఫర్నీచర్ సమకూర్చకపోవటాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని జడ్పిటిసి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధాలక్ష్మి, పిడి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ అంగడి ప్రాంగణం స్థల మార్పు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గ్రామీణ అంగడి ప్రాంగణ స్థలాన్ని నాబార్డ్ వారి సహకారంతో రూ.15లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన మూడు మార్కెట్ షెడ్లకు మార్చినట్టు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ తెలిపారు. గ్రామంలో ప్రతి రోజు, వారాంతపు సంత నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ ప్రాంగణంలోని నిర్వహించాలని తెలిపారు. కూరగాయల విక్రయదారులు, గ్రామస్తులు మార్కెట్ ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శ్రీ రాం ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-దోమకొండ

శ్రీరాం ఫైనాన్స్ సిబ్బంది వేధింపులు తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అంచనూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై గణేష్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్నారం వంశీ (20) ఏళ్లు కూలీ పని చేస్తున్నాడు. మృతునికి ద్విచక్రా వాహనం పైన రెండు సంవత్సరాల క్రితం శ్రీ రామ్ ఫైనాన్స్‌లో 75000 రూపాయలు లోన్ తీసుకొని ప్రతి నెల ఈయంఐ ద్వారా డబ్బులు చెల్లించుతున్నాడు. ఇంకా రూ.15000 బాకీ ఉన్నాయి. ఈ నెల డబ్బులు చెల్లించడానికి ఇబ్బందులు ఉన్నాయాని వచ్చే నెలా చెల్లిస్తాడని చెప్పినా వినకుండా శ్రీరామ్ ఫైనాన్స్ అధికారులు, సిబ్బంది ఇంటికి వచ్చి బెదిరింపులకు పాల్పడినట్టు కుటుంబీకులు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుంచి నోటీసులు పంపుతామని ఇంటికొస్తూ బెదిరింపులకు పాల్పడటంతో తీవ్ర మనస్థాపంతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడదినట్టు ఎస్ఐ గణేశ్ తెలిపారు. కుమారుడి మృతి కారణం అయినా శ్రీ రామ్ ఫైనాన్స్ యాజమాన్యం, సిబ్బందిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మృతుని తల్లి చిన్నరాం లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఉన్నత పాఠశాలలో కల్చరల్ క్లబ్

నవతెలంగాణ-కామారెడ్డి

కేంద్ర సాంస్కృతిక, మానవ వనరుల శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో కల్చరల్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర మానవ వనరుల శిక్షణా సంస్థ, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సాంస్కృతిక కేంద్రం యందు భారతీయ సంస్కృతి - వారసత్వ సంపద, జాతీయ నూతన విద్యా విధానంపై గత సంవత్సరం దేశంలో ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు విజయగిరి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాయిరెడ్డి మాట్లాడుతూ సహజ పర్యావరణాన్ని కాపాడుతూనే ప్రాచీన కాలంలో మన పూర్వీకులు అవలంబించిన శిల్పకళా పద్ధతులు, సహజ హస్తకళలు, వాడిన రంగులు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్, ఉమాదేవి, రాజ్యలక్ష్మి, సుశీల, రవి, స్వప్న, గోపాల్, సుల్తానా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ ప్రాంగణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార సంఘం ప్రతినిధులు విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ఇల్తెపు శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారం అందించాలనే లక్ష్యంతో 170 మంది పిల్లలకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సమాజ సేవలో భాగం కావాలనే లక్ష్యంతో పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ తమవంతు చేయూత అందిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో వివేకనంద సహకార సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు. అలాగే స్థానిక కాలనీ వాసులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం లాంటివి ప్రభుత్వం అందిస్తుంది కనుక ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను, పలకలను, బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఇల్తెపు గంగారం, వివేకనంద సహకార సంఘం ప్రతినిధులు కన్నె శంకర్, లక్ష్మణ్, సాలెన్ రాజేందర్, పాఠశాల హెచ్‌ఎంలు సబితా కుమారి, వరలక్ష్మి, కస్తూరి, కృష్ణవేణి, సీఆర్పీ స్వర్ణలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాజమణి, స్థానికులు సంజీవ్, సాయిలు, చంటి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- విద్యా వనరుల కేంద్రంలో వినతి

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లాలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల బకాయిలను, గుడ్లకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్పీ ఛాయకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి మాట్లాడుతూ.. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించకపోవడంతో తాము అప్పులు చేసి వడ్డీలు కట్టలేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి కింద రూ.500లకే సిలిండర్ ఇస్తామన్న ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వర్తింపచేయాలని ఆమె కోరారు. ఎంతో కష్టపడి చిన్నారులకు వంటలు చేసి అందిస్తున్న తమకు పదివేల రూపాయల గౌరవ వేతనాన్ని వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, బిల్లులను వెంటనే చెల్లించాలని వారు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయకులు సుమేద, శిరీష, సాహేరాబాను, జయమ్మ, స్వరూప, గంగామణి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాలను అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జుక్కల్ ఎమ్మెలే తోట లక్ష్మీకాంతారావ్

నవతెలంగాణ-జుక్కల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జుక్కల్ ఎమ్మెలే తోట లక్ష్మీకాంతారావ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. అధికారులు, డాక్టర్లు అందరూ సమన్వయంతో పనిచేస్తూ వ్యాధులను అరికట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని చెప్పారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యుల కొరత ఉన్న ఆసుపత్రులలో నియామకాలు చేపడతామన్నారు. అంబులెన్సు సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైద్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం..

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖపై ఎమ్మెల్యే తోటలక్ష్మీ కాంతారావు అధికారులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మండలాల వారీగా ప్రస్తుత సీజన్‌కు సంబంధించి రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాల వివరాలు, అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎరువులు, విత్తనాల కొరత రాకుండా నాణ్యమైన విత్తనాలను సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు విక్రయించే దుకాణాలు, వ్యాపారస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రైతు భరోసా, రైతుబీమా, రుణమాఫీ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేకూరేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఉర్దూ పాఠశాలలో టీచర్లను నియమించండి

- కోఆప్షన్ మెంబర్ అల్తాఫ్

నవతెలంగాణ-సదాశివనగర్

ఉర్దూ పాఠశాలలో టీచర్లను నియమించాలని సదాశివనగర్ కోఆప్షన్ మెంబర్ అల్తాఫ్ అధికారులను కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ గైని అనుసూయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తెచ్చినా.. ఎక్కడి గోంగడి అక్కడే ఉందన్నారు. గృహజ్యోతి పథకంలో జీరో బిల్లు రావడం లేదని మండల విద్యుత్ ఏఈ ధర్మారెడ్డి దృష్టికి ధర్మారావుపేట్ ఎం.పి.టి.సి మహిపాల్ యాదవ్ తెచ్చారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ప్రజావాణిని సదాశివనగర్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఉంటుందని తెలిపారు. గతంలో బిల్లులు చెల్లించని వారి కనెక్షన్ తొలగించిన వారు పాత బకాయిలు చెల్లిస్తేనే జీరో బిల్లులు వస్తుందని ఏఈ తెలిపారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని ఏఈఓ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అస్మా అఫ్రిన్ మాట్లాడుతూ.. బి.సి.జి ఇంజక్షన్‌ను టి.బి నివారణకు 19 సంవత్సరాలు పైబడిన వారు ఈ ఇంజక్షన్ తీసుకోవాలని తెలిపారు. కల్వరాల్ సబ్‌సెంటర్ కూలీపోయే స్థితిలో ఉందని తెలిపారు. ప్రతి నెలా సోమవారం రెండవ వారం ఫిట్స్ లాంటి జబ్బులకు వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి గాదారి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ కమిలి నర్సింలు, తహసీల్దార్ గంగాసాగర్, ఎం.పి.డి.ఓ సంతోష్ కుమార్, జిల్లా కోఆప్షన్ మొహినోద్దీన్, ఎం.పి.టి.సిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డు పట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న కోఆప్షన్ మెంబర్

IN THE COURT OF MACT (II. ADDL. DISTRICT JUDGE) AT NIZAMABAD
M.V.O.P.No. 153. of 2022

Between:-
Gandla Hanmandlu and another ...**Petitioners**
And
Pratham Shinde and others ..**Respondents**

To,
Pratham Shinde S/o Pramod Shinde, aged major, Occ: Owner of Motor cycle bearing No.TS-16-EX-6010 R/o H.No.1-44, Shivajinagar, Nizamabad town (Respondent No.1)

Take notice that the petitioners presented an application to this court U/s 163-A of M.V.Act for compensation. Take notice that several times summons were sent to you, but returned unserved. Therefore, you are hereby required to attend before this Honourable court on **15-07-2024 at about 10.30 A.M** either in person or by pleader, failing which the case will be heard and decided in your absence.

Given under my hand and the seal of the court.

// BY ORDER OF THE COURT //
P. Anand Reddy, Advocate, NIZAMABAD-(T.S), Cell No.9849160430.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: NIZAMABAD
I.A. NO. 608 OF 2024 IN O.S. NO. 42 OF 2024

Between:-
Smt Sambar Revathi ...**Petitioner/Plaintiff**
And
Ramarthi Chinna Narsaich & others ..**Respondents/Defendants**

To,
Respondent/Defendant No.1
Ramarthi Chinna Narsaiah S/o Ramarthi Ramulu, Age 55 Yrs, Occ: Agriculutre, R/o H.No.1-183, Kanjar (V) Mugpal (M), Nizamabad (Dist).

Take notice that the above Petitioner/ Plaintiff filed the above petition against you for **PERPETUAL INJUNCTION AND CANCELLATION OF ENTRIES OF MUTATION** and the above case is posted for your appearance on Dtd. **26.06.2024 at 10.30 am** before the Hon'ble Pri.Junior Civil Judge at Nizamabad, either by persons or by your pleader duly instructed on behalf of you failing which the said suit will be heard and determined you exparte.

Hence this notice.

// BY ORDER OF THE HON'BLE COURT //
R. JAGADISHWAR RAO, Advocate, Nizamabad.